# ప్రభువు రాత్రి భోజనపు ప్రచురణ

*“మీరు ఈ రొట్టెను తిని, యీ పాత్రలోనిది త్రాగునప్పుడెల్ల ప్రభువు వచ్చువరకు ఆయన మరణమును ప్రచురించుదురు” (1 కొరింథీయులకు 11:26).*

క్రైస్తవులు ప్రభువు రాత్రి భోజనమును వారంలో మొదటి రోజున ఆచరిస్తున్నప్పుడు ఒకానొక గంభీరమైన భావము సంభవిస్తుంది. సంఘము కూడి యేసు మరణమును ప్రచురించే సమయమది! పౌలు యిలా చెప్పాడు, “మీరు ఈ రొట్టెను తిని, యీ పాత్రలోనిది త్రాగునప్పుడెల్ల ప్రభువు వచ్చువరకు ఆయన మరణమును ప్రచురించుదురు.” ఈ వాస్తవపు వెలుగులో ఈ సందర్భము ఎంత పవిత్రమైనది!

మనము రొట్టె మరియు పాత్రలో పాల్గొనునప్పుడు – మనము – యేసు మరణమును – జ్ఞాపకముచేసికొనుట ద్వారా ప్రచురిస్తాము. మనము ఆయన శరీరపు బలిని విశ్వాసపు కన్నుల ద్వారా చూస్తాము మరియు మన రక్షణకు ఆయన రక్తమును చిందించుటను చూస్తాము. ఈ భావంలో ప్రభువు రాత్రి భోజనము *ఆలోచనాత్మకమైన జ్ఞాపకార్థము!*

దానితోపాటు, మనము దానిని ఆచరించుచున్నప్పుడు, ప్రత్యేకమైన మార్గములో క్రీస్తు సన్నిధికి మనము ప్రవేశిస్తాము. సహవాసములో ఆయనతో మనము భుజిస్తాము (మత్తయి 26:29 చూడుము). ఈ సత్యములో మనము వ్యక్తిగత అన్యోన్యతను లోపలి, మరియు ప్రస్తుత సహవాసమును క్రీస్తుతో కల్గియుండుటను చూస్తాము. మనము ఆశ్చర్యకరమైన ఐక్యతను క్రీస్తుతో అనుభవిస్తాము.

ఇంకనూ, ప్రతి ప్రభువు రాత్రి భోజనపు ఆచరణము ప్రభువు మరణమును వివిధములుగా ఆయన వచ్చువరకు ప్రచురణ చేయబడుతుంది. ఆయన మరణమును జ్ఞాపకము చేసికొనుటను బహిరంగముగా ఎంచుకొనుటద్వారా మనము *సమాజముగా ఒప్పుకొని* యేసు ఆజ్ఞను చేస్తాము. ఆయన మరణము తన పాపములనుండి రక్షిస్తుందని విశ్వసిస్తూ లోకము ముందు ఒప్పుకుంటాము. మిగిలిన సమయమంతా, విధేయులై ప్రపంచ వ్యాప్తమైన క్రైస్తవులు – ప్రతి ఆదివారము ప్రభువు రాత్రి భోజనములో పాల్గొనుటవలన – వారికొరకు యేసు చనిపోయాడని రూఢిగా చెప్తారు. లోకంలో యేసు తాను విడిచివెళ్ళిన సాక్ష్యములో ప్రభువు రాత్రిభోజనము ఒకటి.

“ప్రచురించుట” అను పదము ప్రత్యేకించి ఉపదేశించునది అని అర్థం. అది నోటి చాటింపు సువాసనను కల్గియుంటుంది. మన ప్రార్థనలలో, దాని ఉపయోగపు పఠనములో, మన ప్రశాంతతలో, భక్తితో జ్ఞాపకము చేయుటలో మనము ప్రభువు రాత్రి భోజనమును ప్రకటిస్తాము. దాదాపు ఎల్లప్పుడు “ప్రచరణ” సువార్తకు సంబంధించి క్రొత్త నిబంధనలో ఉపయోగించబడినది. క్రైస్తవులు ప్రభువు బల్లలో పాల్గొనుటవలన ఏమి ప్రచురణ చేస్తారు? ఒక భావంలో, ఆయన మరణ, సమాధి మరియు పునరుత్థానపు సువార్తను మనము బోధిస్తాము. ఈ వాక్య భాగములో పరిశుద్ధాత్మ ఉపయోగించిన వర్తమాన కాలం కొనసాగు ఆత్మీయతను కలిగియుంది. ఈ ప్రచురణ ప్రతి ఆదివారము, అన్ని సంవత్సరాలలో, కాలము ముగింపు వరకు ప్రకటన జరుగవలసియుండెను. మనము ప్రభువు రాత్రి భోజనము చేయునప్పుడెల్ల,

ఈ ప్రకటన జరుగుతుంది. అది మూడు దిశలలో కదులుతుంది.

### మన సొంత హృదయాలకు

*ప్రభువు రాత్రిభోజనమును మన సొంత హృదయాలకు ప్రచురిస్తాము.* ఈ భోజనమును భుజించుటయందు, యేసు శరీరము మరియు రక్తము మనకు రక్షణను సంపాదించెనని మనంతట మనము జ్ఞాపకం చేసుకుంటాము. ఆచరణము భౌతికమైన దానికంటె మానసికమైనది. ఆయన బలి మరియు ప్రాయశ్చిత్తమును ఆలోచించుటకు రొట్టె మరియు ద్రాక్షారసములో మనము పాలుపొందుతాము. తినుట మరియు త్రాగుటలో ఏ *జీవనాధారము* లేదు; కాని విధేయత అను ఒక కార్యముగా జ్ఞాపకము చేసుకొనుట వలన గుణగ్రహణం, క్రొత్తదియగును; ఆత్మీయ ఆహారము, మరియు దైవికమైన సహవాసమును మనకు అనుగ్రహిస్తుంది.

### పరస్పర హృదయములకు

*పరస్పర హృదయములకు మనము ప్రచురిస్తాము.* ఈ భోజనము సంఘపు ఒక కార్యము, దేవుని పిల్లలు కలిసి – పాల్గొనుట. ఈ కార్యములో యేసు ఆత్మీయ శరీరము ఆయన భౌతిక దేహమును మరియు ఆయన సిలువపై చేసిన బలిని జ్ఞాపకము చేస్తుంది. మన ఆరాధన లోపలికి, బయటికి మరియు పైకి వెళ్ళుతుంది. మనము మనతో మాట్లాడుకుంటాము, ఒకరికొకరము మాట్లాకుంటాము, మరియు మన రక్షకునితో మరియు మన దేవునితో మాట్లడుతాము. మనము పరస్పరము ప్రచురిస్తాము, "యేసు నాకొరకు చనిపోయాడని విశ్వసిస్తాను, మరియు ఆయన మరణము ద్వారా మన అందరిని తన శరీరంలోనికి తెచ్చాడని నమ్ముతాను."

### క్రైస్తవేతర హృదయాలకు

*మనము క్రైస్తవులు కాని వారి మనస్సులకు ప్రభువు మరణమును ప్రచురము చేస్తాము.* ఆయన లోకమునకు యేసు రక్షకుడని నిరంతరము పాపులకు జ్ఞాపకము చేయుటకు ప్రభువు రాత్రి భోజనము సంఘమునకు ఒక మార్గము. ఆయన భోజనము సంఘమునకు మరియు లోకమునకు ఒక జ్ఞాపకార్థము. ప్రతిసారి భోజనము, దానిని చూచువారికి ఆయన మరణమును ప్రచురము చేస్తుంది లేదా దానిని గూర్చి జాగ్రత్త పడేటట్లు ఉంచుతుంది. వారంలో మొదటి దినపు ప్రభువు రాత్రి భోజనపు ఆచరణము ఆయన మరణమును నిరంతరముగా మరియు విధేయతగా ఆయన తిరిగివచ్చువరకు ప్రకటిస్తుంది.

### ముగింపు

రొట్టెను తిని పాత్రలోనిది తాగుటవలన తన మరణమును జ్ఞాపకము చేసుకొనుమని యేసు తన అపొస్తలులకు చెప్పాడు, ఆయన సంభవింపబోవు తన మరణమును ప్రచురము చేయుచుండెను. ఆయన కార్యములు ప్రకటనయుతమైనవి మరియు ముందుగా సూచింపబడినవి. మనము ప్రభువు రాత్రి భోజనములో పాల్గొనునప్పుడు, ఆయన మరణమును సంభవించిన వాటన్నిటిలో గొప్పదిగా మనము ప్రచురపరుస్తాము. ఆయన అనుభవించిన

చారిత్రికమైన మరణమువైపు వెనుకకు చూస్తాము. నిజముగా, తరుచుగా మనము దానిని చేయుటవలన, మనము ప్రభువు మరణమును ఆయన వచ్చువరకు చూపుతాము.

---

*“కాబట్టి అతని వాక్యము అంగీకరించినవారు బాప్తిస్మము పొందిరి; ఆ దినమందు ఇంచుమించు మూడువేలమంది చేర్చబడిరి. వీరు అపొస్తలుల బోధయందును సహవాసమందును, రొట్టె విరుచుటయందును ప్రార్థన చేయుటయందును ఎడతెగక యుండిరి” (అపొస్తలుల కార్యములు 2:41, 42).*

*“ప్రభువు వచ్చువరకు ఆయన మరణము [అనే వాక్యం] ... మూడు విషయములను నొక్కి చెప్తుతుంది. సువార్తకు పునాదియు, క్రొత్త నిబంధన స్థాపనకు మూలమైన క్రీస్తు సిలువపై మరణం, ఆయన రాకడవరకు రాబోవు క్రైస్తవుల నిరీక్షణను సూచిస్తుంది. క్రీస్తు సజీవ ప్రభువై ఉన్నాడను విషయాన్ని ప్రభువు నొక్కి చెప్పాడు.”[1]*

---

సూచన

[1]Fred Fisher, *Commentary on 1 & 2 Corinthians* (Waco, Tex.: Word Books, 1975), 187.